**G. NIRANJAN** M.Com., LL.B
*Chairman*
**Telangana Commission For Backward Classes**

# 6-2-915, 4th Floor, Rear Block,
HMWS&SB Building Premises,
Khairatabad, Hyderabad - 500 004.
**Phone** : 040-2339 5675
**Mobile** : +91 98492 00860
**E-mail** : chairman.tgcbc@gmail.com
tgcbc2024@gmail.com

**D.O.Letter No.21/Chairman/2025, Dt. 08.01.2025**

Dear Respected Satpathy Ji

**Sub:** TGCBC – News Item captioned "గురుకులంలో ఫుడ్ పాయిజన్" published in Disha Daily Newspaper reporting that food poisoning took place in MJPTBCW Residential School, Sharmanagar, Karimnagar on 06.01.2025 – Detailed report called for – Regarding.

**Ref :** 1. News Item published in Disha Daily Newspaper, dated.08.01.2025.

**@@@@@**

I draw your kind attention to the reference cited wherein a News item captioned 'గురుకులంలో ఫుడ్ పాయిజన్' is published in Disha Daily Newspaper reporting that food poisoning took place in MJPTBCW Residential School, Sharmanagar, Karimnagar on 06.01.2025 resulting hospitalization of around (23) students.

In this connection, I request you to kindly look into the matter personally and see that necessary support is provided to the students for their speedy recovery. Please take all necessary precautionary measures to avoid recurrence of such incidents in future.

Further, I request you to enquire into the matter and furnish a detailed report to this Commission within (3) days.

With Regards

Yours Sincerely,

**(G. Niranjan)**

To
Smt. Pamela Satpathy, IAS,
Collector & District Magistrate,
Karimnagar District.

**Res.:** 13-1-64-4/A, Avanti Nagar, Hyderabad - 500 018, **E-mail :** gopishettyniranjan@yahoo.co.in

# గురుకులంలో ఫుడ్ పాయిజన్

- కరీంనగర్ శర్మనగర్ జ్యోతి బాపూలే బీసీ హాస్టల్‌లో ఘటన
- చికిత్స పొందుతున్న 23 మంది విద్యార్థినులు
- పోలీసులు, విద్యార్థి సంఘాల మధ్య తోపులాట




**దిశ,బ్యూరో కరీంనగర్:** కరీంనగర్ శర్మనగర్‌లోని మహాత్మ జ్యోతి బాపూలే బీసీ హాస్టల్ లో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రాత్రి భోజనం చేసిన వెంటనే విద్యార్థులు కడుపు నొప్పితో తీవ్రంగా ఇబ్బంది పడ్డ విద్యార్థులు ఆపై వాంతులు విరేచనాలు కావడంతో పరిస్థితిని గమనించిన సిబ్బంది మంగళవారం తెల్లవారు జామున విద్యార్థులను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన 23మంది విద్యార్థినులకు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులు రాత్రి భోజనంలో కాలిఫ్లవర్ సాంబార్‌తో భోజనం చేసినట్లు చెబుతున్నారు. అస్వస్థతకు గురైనా విద్యార్థులను కరీంనగర్ జాయింట్ కలెక్టర్, ఆర్డీవో ఆసుపత్రికి వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఆపై హాస్టల్ ను సందర్శించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు

### విద్యార్థి సంఘాల ఆందోళన ..

విద్యార్థినులు అస్వస్థకు గురికావడంతో విద్యార్థి యువజన సంఘాలు ఆందోళకు దిగాయి .ఏబీవీపీ నాయకులు హాస్టల్ ముందు బైటాయించి ఆందోళనకు దిగగా, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. మరోవైపు బీసీ సంఘం నాయకులు సైతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించి అస్వస్థతకు కారణాలు ఆరోగ్య పరిస్థితి లను అడిగి తెలుసుకున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు, విద్యార్థి సంఘల నాయకులకు మధ్య తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అస్వస్థతకు గురైన విద్యార్థినులకు అధికారులు పోలీసు పహారా మధ్య చికిత్స అందిస్తున్నారు.

### కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరా..

ఫుడ్ పాయిజన్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరా తీశారు. ఢిల్లీ నుంచి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేసిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కాలిప్లవర్ కూర తినదంవల్ల విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని కలెక్టర్ వివరించినట్టు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని,ఆసుపత్రి నుంచి డి శ్చార్జ్ అయ్యారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుకులాలు, హాస్టళ్లలో భోజనం విషయంలో మరిన్ని జాగ్రతలు తీసుకోవాలని శు భ్రత, నాణ్యత విషయంలో రాజీపడొద్దని కేంద్ర మంత్రి కలెక్టర్ కు సూచించారు.

## ప్రభుత్వ దవాఖానాలో సమస్యలు



అస్వ స్థతకు గురైన విద్యార్థులను అధికారులు చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడ అనారోగ్యంతో అవస్థలు పడుతున్న విద్యార్థినుల పరిస్థితి దయనీయంగా మారింది . చికిత్సకోసం ఆసుపత్రికి తరలించిన అధికారులు వారికి సరైన వైద్యం అందించేందుకు సరిపడ స్టాండ్ లు బెడ్స్ లేక పోవడంతో ఒక్కో బెడ్ పై ఇద్దరి కూర్చోబెట్టి చికిత్స చేయడం, ఒకే స్టాండ్ కు నాలుగు సెలైన్ లు పెట్టి విద్యార్థులకు ఎక్కించడం స్టాండ్ లేదు. విద్యార్థినులు సెలైన్ లు చేతిలో పట్టుకుని బెడ్ పై కూర్చోవడం, సరైన దుప్పట్లు లేకపోవడం గమనార్హం.